
పడకమీద అసహనంగా అటునుంచి ఇటు దొర్లాడు కౌంతేయరావు. మరో పదినిముషాలు గట్టిగా కళ్ళు మూసుకుని ప్రయత్నించాడు. అయినా నిద్ర రాలేదు. ఎందుకు చెప్మా అని ఆశ్చర్య పోయాడు.

తనకు నిద్ర రాకపోవడానికి గల కారణాల గురించి ఆలోచించేడు. ఆరోజు ఏదన్నా జరగనిది ఏదో జరిగిపోయి వుండాలి లేదా రోజూ జరిగేది ఏదో జరక్కుండా వుండివుండాలి. ఏమిటది?

# బదిలీ

పాలకూర సీతాలత



ఆఫీసుకు వచ్చి మళ్ళీ ఏదో వంక పెట్టుకుని సీట్లో కూర్చోకుండా తిరిగే "చక్రాలరావు" ఈ రోజు అందుకు విరుద్ధంగా ప్రవర్తించలేదు. తోటి క్లర్కు "గుర్నాధం" యథా ప్రకారం ఈ రోజు కూడా పార్టీల దగ్గర చెయ్యి చాపాడు. టైపిస్టు "రోజీ" చిరునవ్వులతో ఓరగాచూస్తూ తనకున్న దానిని మరొక కుర్ర టైపిస్టుకి అంటకట్టెయ్యడం ఈ రోజు కూడా జరిగింది. మిత్రుడు "అప్పారావు" అయిదు రూపాయలు అప్పు అడగడం, తను లేదు అనడం ఈ రోజు కూడా జరిగింది. జీతం వచ్చిన రోజు కూడా లేద అరుపులు అరుస్తూ ప్రతీ రోజూ తన చేతనే టీ టిక్కట్టు కొనిపించే "పెద్దారావు" ఈ రకంగానే ప్రవర్తించాడు ఈ రోజు కానీ అందుకు భిన్నంగా కాదు. సెక్షనాఫీసరు గరుడాచలంగారిని ఏడిపించడం కోసం ఈ రోజు కూడా ఆయన ముక్కుపొడుం డబ్బాలోని పొడుం పారబోశారు కుర్రగుమాస్తాలు. "హాస్పిటలుకు వెళ్ళాలి గంట పర్మిషన్ ఇవ్వండి" అని రోజూ అడిగివెళ్ళే "జబ్బులరావు" ఈరోజూ పర్మిషన్ తీసుకుని వెళ్ళాడు.

నలభయి పై బడిన ఆడగుమాస్తా తనతో ఎవ్వరూ సరిగ్గా సరదాగా మాట్లాడటంలేదనీ ఆ కుర్ర టైపిస్టు "రోజీ"తోనే మాట్లాడుతున్నారనీ ఈరోజూకూడా గింజుకుంది.

ప్యూను "పెంచలయ్య" ఈ రోజూకూడా ఏదో వంకపెట్టి తనదగ్గర రెండు సిగరెట్లు గుంజేశాడు. కేష్ సెక్షన్‌లోని కైలాసరావు ఈ రోజూకూడా పార్టీలకు పేమెంట్ చేస్తూ చిల్లరలేదని కొన్నినోట్లు నొక్కేశాడు.

అయితే మరి సంగతి ఏమిటి? జరిగేవన్నీ జరిగాయి కదా! నిద్దర ఎందుకు రాలేదు? ఆ, గుర్తొచ్చింది.... జరిగేది జరగలేదు.

ఆఫీసరు దూర్వాసరావుగారు తనని ఈ రోజు చివాట్లు వెయ్యలేదు.

అవును.... అందుకు కారణం ఆయన టూర్లో వెళ్ళిపోవడమే.

తన నిద్ర లేమికి అదే కారణం....

ఏం చెయ్యాలో తోచడంతో ఒక్కసారి మంచం మీంచి క్రిందకు దూకాడు. లైటు వేశాడు.

ఎందుకైనా మంచిదని కిటికీ తెరదించాడు.

ఆఫీసరు పోజులో విటారుగా నిలుచుని నడుంమీద చెయ్యి వేసుకుని అధికారం ఉట్టిపడే గొంతుకతో—

"ఏమిటయ్యా కౌంతేయరావు? ఈ ఫైలు ఇలాగేనా డీల్ చేసేది? అన్నీ తప్పులే. నా అస్మకొద్దీ దొరికావు. కొత్త ఒళ్ళుదగ్గరుంచుకుని పనిచెయ్యి. నాకు చికాకు తెప్పించకు. కోపం వస్తే ఏం చేస్తానో తెలియదు. నీ సి.ఆర్. కు బొక్క పెట్టెయ్యగలను...." అన్నాడు కౌంతేయరావే ఆఫీసరుగా నటిస్తూ.

ఆ తర్వాత మళ్ళా వినయంగా వంగి దణ్ణం పెడుతూ, అణకువగా అన్నాడు-

"సారీసర్! ఇంకెప్పుడూ అలా పొరపాటు రానియ్యను. నా సి.ఆర్. పాడు చెయ్యకండి సార్! పిల్లలు గలవాడినా

పెళ్ళాం వున్నవాడిని ....” అన్నాడు కౌంతేయరావు— కౌంతేయరావుగానే అతి వినయంగా.

ఆ రకంగా ద్విపాత్రాభినయం చేశాడు. మళ్ళీ ఆఫీసరు దూర్వాసరావుగా మారి-

“సరే.... వెళ్ళు....” అని హూంకరించాడు.

“చిత్తం....”సన్నగా గొణిగేడు కౌంతేయరావు. కౌంతేయరావుగా.

ఆ తర్వాత దించిన కిటికీ తెర ఎత్తివేసి. లైటు ఆర్పి మంచం ఎక్కాడు.

నిజంగానో, ఉత్తిగానో—చివాట్లు తినడం అయిపోయింది కనుక తనకు నిద్రరావాలి.

చిత్రం- అదే జరిగింది.

మరో అయిదు నిముషాల్లో కుంభకర్ణుడి తమ్ముడిలా గుర్రుకొడుతూ నిద్రపోయేడు కౌంతేయరావు.

* * *

భార్యను పుట్టింటికి పంపించి నాలుగునెలలు అయిపోయింది. కాలునిలవటంలేదు కౌంతేయరావుకి. అందుకే ఒకసారి చూసిరావాలని అనిపించి వారం రోజులు సెలవు పెట్టేడు. ఆ సెలవు కోసం కూడా దూర్వాసరావు చేత చివాట్లు తిన్నాడు.

“ఇప్పుడెందుకయ్యా?” అన్నాడు దూర్వాసరావు.

“నా భార్య ప్రసవించే రోజులు దగ్గరపడ్డాయి. ఇక్కడ నేను వుండలేకపోతున్నాను. అందుకే సెలవు....”సన్నగా అన్నాడు కౌంతేయరావు.

“నువ్వు చెయ్యవల్సింది ఏదోచేసేశావు. అక్కడితో నీ పని అయిపోయింది. ఇక కనవల్సింది ఆమె. నువ్వు వెళ్ళి ఏం చేస్తావు?....దగ్గరవుండి కనిపిస్తావా? కూడా వుండి తొందరగాకనమని ప్రోత్సహిస్తావా? లేక ఆమె పడుతున్న బాధ చూడలేక వకాల్తా పుచ్చుకుని నువ్వే కంటావా?....”కోపంతో చిందులు తొక్కేడు దూర్వాసరావు.

కౌంతేయరావుకూడా కోపం వచ్చింది. అభిమానం వచ్చింది. అయినా తమాయించుకున్నాడు.

“ఏం చెయ్యాలో అక్కడకు వెళ్ళాక నిర్ణయం చేసుకుంటాను. ముందు అసలు నన్ను ఇక్కడ్నుంచి కదలనియ్యండి....” అన్నాడు.

కౌంతేయరావు బాధపడిపోతూ నిల్చుని వున్నాడు.

అతన్ని కాదంటే అక్కడే అతనికి నొప్పులు వచ్చేస్తాయని భయపడ్డాడు. దూర్వాసరావు అందుకే వెంటనే వెళ్ళరా.... లీవు గ్రాంటు చేశాను....” అన్నాడు.

నేలమీద నడవకుండా గాల్లో ఎగురుతూ వెళ్ళిపోయేడు కౌంతేయరావు.

రైలు దిగేవరకూ భార్య “సుదేహ” కళ్ళముందు కదిలింది.

* * *

భార్యకొంగు పట్టుకుని రెండు రోజులు తిరిగేక మనసు శాంతించింది కౌంతేయరావుకి. “అనవసరంగా ఇప్పుడు ఎందుకు వచ్చారండీ?” అంది భార్య సుదేహ.

నవ్వుతూ విషయం దాటవేశాడు. “బెంగ పెట్టుకుని వుండలేకపోయి....” అంటే చిన్నతనం అనిపించి.

సుదేహ అన్నగారు ధృవ ఒక ప్రముఖ దిన పత్రికలో రిపోర్టర్.

టైము పాస కోసం ధృవతో తిరిగేడు రెండురోజులు మన హీరో.

ఆ రోజు బీద జనోద్ధారక బిరుదాంకితులైన బీరరాజుగారు చనిపోయేరు. సంతాప సందేశాలు కలెక్టు చెయ్యడం కోసం 'ధృవ' వెళ్తూ కౌంతేయరావుని వెంటబెట్టుకుని వెళ్ళేడు.

ఒక రాజకీయ నాయకుడిని పట్టుకుని “బీరరాజుగారిపై మీ అభిప్రాయం ఏమిటి?” అని అడిగేడు ధృవ.

ఆ రాజకీయ నాయకుడు పళ్ళు పటపట లాడించేడు. గుప్పిట బిగించేడు. ఆవేశంగా అన్నాడు— “ఆ బీరరాజు పరమనీచుడు కపటి. స్వార్థపరుడు. తన బాగుకోసం ఇతరుల్ని నాశనం చేశాడు. నోరు విప్పితే అబద్ధాలు. నీతి నియమాలు లేవు.

రాక్షసుడని చెప్పవచ్చు. దేశం పాడవ్వడానికి వాడే కారకుడు. ఆడంబరాలు హెచ్చు. తనదారికి అడ్డువచ్చిన వాళ్ళను హత్య చేయించాడు....ఇంతకూ ఏమిటి విషయం? అతన్ని గురించి ఎందుకడిగారు?”

“ఆయన ఈ ఉదయం గుండెపోటుతో చనిపోయారు కదా! అందుకే సంతాప సందేశాలు కలెక్టు చేస్తున్నాను....”అన్నాడు ధృవ.

“చచ్చాం!....ఆ విషయం ముందుగా చెప్పరూ?....ఇందాకా నేను చెప్పినదంతా రాసుకున్నారా?....” ఆత్రంగా అడిగేడు ఆ రాజకీయ నాయకుడు.

“అవును....” ధృవ అన్నాడు.

“అదంతా క్యాన్సిల్. మళ్ళీ చెప్తాను. అది రాసుకోండి....” అని ఒక నిముషం ఆగేడు.

ధృవ ఆ రాసిన మేటరు కొట్టేశాడు. రాజకీయ నాయకుడు చెప్పినది రాసుకున్నాడు ధృవ. అది ఇలా వుంది:


“శ్రీ బీరరాజు గొప్ప రాజనీతిజ్ఞుడు. నిస్వార్థపరుడు. కల్లాకపటం లేనివాడు. ఇతరుల బాగుకోసం తన జీవితం పణంగా పెట్టినవాడు. నీతిపరుడు. అన్యాయం అంటే తెలియనివాడు. చివరి ఊపిరి వరకూ దేశసేవలో లీనం అయ్యాడు. దేశాన్ని బాగు చేశాడు. నిరాడంబరుడు. అకళంక దేశభక్తుడు. ఆయన మరణంతో దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది. ఆయన లేని లోటు తీర్చలేనిది....”

“వస్తాన్సార్....” అని సెలవు తీసుకున్నాడు ధృవ.

దారిలో అర్థంకాని కౌంతేయరావు అడిగేడు.

“ఏమిటి బావా? వీడు ప్లేటు ఫిరాయించేశాడేమిటి?”

“లోకం తీరే అది.... చనిపోయేకా పొగుడుతుంది. బ్రతికినన్నాళ్ళు తిడుతుంది.... అంతేకాదు. ఎవరైనా బదిలీ అయివెళ్తున్నా అంతే.... ఉత్తప్పుడు తిట్టిననోరే ఇంద్రుడనీ,చంద్రుడనీ పొగుడుతుంది....” చాలా సామాన్యంగా అన్నాడు ధృవ.



అది వినగానే కౌంతేయరావులో ఏదో ఆలోచన మెరిసింది.

కౌంతేయరావు పనిచేసే కంపెనీ హెడ్డాఫీసు ఆ ఊళ్ళోనే వుంది. ధృవద్వారా ఆ హెడ్డాఫీసులోని ఒక పెద్ద ఆఫీసరుని పట్టుకుని 'బదిలీ' కోసం బతిమాలాడు.

"వేకెన్సీలు లేవు...." అన్నాడు ఆ ఆఫీసరు.

"అక్కర్లేదు....నాకు నిజంగా ఇక్కడకు రావాలని లేదు! బదిలీఅయినట్లు ఆర్డర్లు ఇయ్యండి. మరొక నెల తర్వాత అవి కాన్సిలు చెయ్యండి. అంతే కావాలి. నేను రిలీవు కాకుండానే. అక్కడ్నుంచి కదలక ముందే కాన్సిలు ఆర్డర్లు ఇయ్యండి..."అని కాళ్ళు పట్టుకున్నాడు.

"అందువల్ల మీకు లాభం ఏమిటి?" అన్నాడు ఆ ఆఫీసరు కౌంతేయరావుని అర్థం చేసుకోలేక.

"అదంతా వదిలెయ్యండి. నా కోరిక తీర్చండి..."గింజుకున్నాడు కౌంతేయరావు. ధృవ కూడా చెప్పడంతో ఏ కళ నున్నాడో, "సరే...." అన్నాడు ఆయన.

* * *

డ్యూటీలో చేరాడు కానీ.ప్రతిరోజూ తన ఆర్డరుకోసం ఎదురుచూస్తున్నాడు కౌంతేయరావు. ఒక శుభముహూర్తాన అది రానే వచ్చింది. సుదేవకు అసలు విషయం తెలియదు పాపం! "మీకు బదిలీ అయ్యిందట కదా. ఇక్కడికే! సంతోషం. త్వరలో వచ్చెయ్యండి..."అని రాసింది. 'అది కుదరదులే' అనుకున్నాడు.

"ఎప్పుడు రిలీవు చెయ్యమంటావు?" దుర్వాసరావు అడిగేడు.

"ఒక నెల తర్వాతసార్. కొంచెం పర్సనల్ ప్రోబ్లమ్ వుంది...." అని కోరాడు.

బదిలీ ప్రమోషన్‌తోపాటు అయితే త్వరగా వెళ్ళిపోవాలని అనుకుంటారు ఎవరైనా. వట్టి బదిలీయే అయితే ఎప్పుడు వెళ్ళినా ఒకటే!

నాలుగేళ్ళుగా తమతో కలిసి పనిచేసిన వాడు వెళ్ళిపోతున్నాడని ఆఫీసులో అందరూ అతనికి పార్టీ చేశారు. అందులో దూర్వాసరావు ప్రసంగించారు. ఆ ప్రసంగంలో ఆయన అక్కడక్కడ విసిరిన పొగడ్తలు ఇలా వున్నాయి :

(1) "కౌంతేయరావు ఈ ఆఫీసుకే కుడి చెయ్యి. అతను వెళ్ళిపోతే మనకి చాలా నష్టం...."

(2) "అతను ఇన్నాళ్ళు పనిచెయ్యగా చూశాను. ఒక్కసారికూడా వేలెత్తిచూపించగల పొరపాటు అతను చెయ్యలేదు. పని విషయంలో చాలా దిట్ట."

(3) "ఎంత పెద్దపని ఇచ్చినా"నాకు చేత కాదు...." అని అతను అనలేదు. "ప్రయత్నిస్తాను...." అనేవాడు. కష్టపడి ఆ పని చేసేవాడు. మెప్పు పొందేవాడు...."

(4) "టైము అయిపోయిందని ఇంటికి వెళ్ళిపోయే రకం కాదు. అవసరం అనుకుంటే ఆలస్యంగానైనా కూర్చుని పని పూర్తి చేసేవాడు...."

(5) "గర్వం అనేది ఏమిటో ఎరుగడు. ఇతరులు అతన్ని చూసి చాలా నేర్చుకోవాలి...."

(6) "ఆఫీసుటైములో పర్మిషన్ తీసుకుని ఏనాడూ వెళ్ళలేదు. ఆఫీసుకి వస్తే సీటుకే అంకితం అయిపోయేవాడు...."

(7) "సాధారణంగా సెలవు పెట్టడు.రికార్డు తిరగేస్తే ఆ విషయం నిజం అని తెలుస్తుంది...."

(8) "ఒకసారి చెప్తే విషయం అర్థం చేసుకుంటాడు. చాకులాంటి బుర్ర...."

(9) "అతనికి అందరూ మిత్రులే. ఎవ్వరితోటీ గొడవపడటం నేను చూడలేదు...."


ప్రగతి పబ్లిక్ స్కూల్
ఇంగ్లీషు మీడియం
4 వ నెం పోలీస్ స్టేషన్ ఎదుట
సూర్యారావుపేట విజయవాడ-2

1983-84 విద్యా సంవత్సరమునకు
L.K.G నుండి 5 వ తరగతి వరకు
ఎడ్మిషన్లకు రిజిస్ట్రేషన్లు
జరుగుచున్నవి.
పరిమిత సీట్లు వసతి గలదు!

ప్రిన్సిపాల్: PHONE 77972
యలమంచిలి బంగారుబాబు M.Sc, B.Ed,







లేటెస్ట్ డిజైన్లలో కొత్తస్టాకు వచ్చింది!
వివాహాది శుభకార్యములకు కావలసిన
బెనారస్ ఆర్గంజా, కోటా, ఆర్గండి, షిఫాన్
100% ఇంపోర్టెడ్ పాలియెస్టర్, లేపాక్షి, చందేరి, వాయిల్
రెండు ముక్కల చీరెలు లభించు ఏకైక షో రూమ్!
అన్ని రకాల చీరెలు హోల్ సేల్ ధరలకే లభించును.
నేడే దయచేయండి!
మిల్‌టెక్స్ షో రూమ్
V.H.R. కాంప్లెక్స్
బిసెంట్ రోడ్, విజయవాడ-2



SILENT MOVIE
HOME CINEMA PROJECTOR
Price Rs. 150/-



For detailed Catalogue book send Postage Stamps or M. O. for Rs. 2-50. Please write only in English.

**Film Company**
Post Box No. 289,
SIVAKASI-626123, Tamilnad



# ఇది మీకు చాలా ఉపయోగం

మీకు 'వ్యవహారదర్శిని' అనే తెలుగుపుస్తకం చాలా ఉపయోగం. అందులో ఆస్తికొన్నా అమ్మినా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాపార, పరిశ్రమలకె లాంటి లైసెన్సులు తీసుకోవాలి, అన్నిమతాల వివాహ, విడాకుల నిబంధనలు స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, పెద్దవారితో ప్రమాదంరాబోతే పోలీసురక్షణకు ఎవరికెలావ్రాయాలి, ఇండ్లస్థలాలకెలా ధరఖాస్తు పంపాలి, లాడ్జింగుల్లో వ్యభిచారనిరోధరూల్సు, వాటినుంచి రక్షణవివరాలు, మీరుతెలుసుకోదగిన అనేక చట్టాలవివరాలు, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పిటీషన్లు, ఫిర్యాదులు ఉత్తరాలు ఎలావ్రాయాలి, వాటివివిధ నమూనాలు అందున్నాయి. సుమారు 300 పేజీలపుస్తకం. ధర రూ!12. వి.పి.పోష్టుఖర్చు రూ!3. అదనం. దేశసేవ ప్రచురణలు, నెం.2, ఇందిరానగరు, వెంగలరావునగరు టాంకుసమీపాన హైదరాబాదు-500890కు, మీఉపయోగానికి వ్యవహారదర్శిని పుస్తకం ఒకటి వి.పి. పోష్టుద్వారా మీకు పంపించమని నేడే ఉత్తరంవ్రాయండి.

(10) "అందరూ గంటలో చేసేపని అతను అరగంటలో చేస్తాడు. అది కూడా ఏ పొరపాట్లూ లేకుండా...."

ఒక్కొక్క పొగడ్తకీ గాలి కొడుతున్న బెలూన్లా పొంగిపోయేడు కౌంతేయరావు. తన లక్ష్యం నెరవేరింది. ఎప్పుడూ తిట్టే దూర్వాసరావు చేతనే పొగిడించుకున్నాడు. తనకు కావల్సింది అదే. ఆ రోజు జీవితంలో మరువలేనిది అనుకున్నాడు. ముందుగానే టేప్‌రికార్డర్‌లో ఆ దూర్వాసరావుగారి స్పీచ్ టేప్ చేయించే ఏర్పాట్లు చేసుకోవడం మంచిదనే అనుకున్నాడు.

ఆ తర్వాత టేప్‌లో ఆ స్పీచ్ ఎన్నిసార్లు విన్నాడో లెక్కలేదు.

కంఠతా వచ్చేసింది. వాటిని పాయింట్ వైజ్ గుర్తు పెట్టుకున్నాడు.

మరొక నెల తిరక్కుండానే అతని బదిలీ కాన్సిల్ అయ్యింది.

ఈమధ్య వచ్చిన ప్రమోషన్ అతన్ని రాటుతేలేలాగ చేసిందో, లేక అతనికి నెల క్రితం పుట్టిన కొడుకు తండ్రిలో ధైర్య సాహసాలు నింపిపోశాడో తెలియదుగానీ కౌంతేయరావులోని పిరికితనం పూర్తిగా పోయింది. దూర్వాసరావుగారికి ధైర్యంగా కొంచెంకొంచెం జవాబు చెప్పగల్గుతున్నాడు

దూర్వాసరావు మండిపడితే, నిలదొక్కుకుని జవాబు ఇస్తున్నాడు.

"నువ్వు చేతకానివాడివి...." అని ఆఫీసరు అన్నప్పుడు,

"మీ పొగడ్త నెం. 1 గుర్తుందా? నేను కుడిచెయ్యి లాంటి వాడినన్నారు...." అని అడిగేడు.

"ఏమిటయ్యా! ఒక్క పనీ సరిగ్గా చెయ్యవు? అన్నీ తప్పులే...." అంటే—

"పొగడ్త నెం. 2 గుర్తుంచుకోండి.... ఒక్కసారి కూడా వేలెత్తి చూపించగల పొరపాటు చెయ్యలేదన్నారు...." అన్నాడు ధీమాగా.

"ఎందుకు చేతకాదు? ప్రయత్నించు...." అంటూ అతనికి సాధ్యంకాని పని ఇచ్చినపుడు నిష్కర్షగా తనుచెయ్యలేనని చెప్పేడు. ఇంకా ఏదో అనబోతే—

"మీ పొగడ్త నెం. 3 మర్చిపోయినట్లున్నారు?...." గదమాయించి అడిగేడు.

"ఆలస్యమైనా ఈ పని పూర్తిచేసివెళ్ళు. అసలు ఎప్పుడైనా ఆఫీసవర్సు దాటి వున్నావా?" అని అడిగితే,

"యూనో ఇట్ .... రిఫర్ యువర్ పొగడ్త నెం. 4...." అన్నాడు దర్జాగా.


"ప్రమోషన్ వచ్చిందని గర్వమా?..." అని ఇంకోసారి అన్నాడు దూర్వాసరావు.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
వచ్చే సంచిక!
మీరు మెచ్చే ఉగాది సంచిక!!
ఉగాది (1983) కథలపోటీలో
బహుమతులు గెలుచుకున్న కథలతో
అందమైన ముఖచిత్రం, 96 పేజీలు
అనేకానేక ఆకర్షణలతో.........
22-4-83 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
ఉగాది పండుగకు ముందుగానే
మీకరకమలాలను అలంకరిస్తుంది.
వెల రూ. 2/—
మీ కాపీకై వెంటనే మీస్థానిక ఏజెంటును అడగండి.

"అలాంటిది నాకు లేదని మీ పొగడ్త నెం. 5 చెప్తోంది...." అన్నాడు స్థిరంగా.

"ఎన్నిసార్లు తీసుకుంటావు పర్మిషన్లు?.. అవిలేకుండా రోజు గడవదా?...." అని అడిగేడు దూర్వాసరావు పర్మిషనడిగిన కౌంతేయ రావుని.

"నేను ఎన్నిసార్లు పర్మిషన్ తీసుకున్నానో మీ పొగడ్త నెం. 6. చెప్తుంది." అన్నాడు సూటిగా.




"నువ్వు చాలా పెలవు వాడతావు...." అని అంటే "అది అబద్ధం అని మీ పొగడ్త నెం. 7. చెప్తుంది...." అన్నాడు.

"నీది మట్టిబుర్ర. ఎన్నిసార్లు చెప్పినా అర్థం చేసుకోవు...." అంటే—

"ఎందుకు సార్ అబద్దాలు? మీ పొగడ్త నెం. 8లో మీరు ఏమన్నారో ఆలోచించండి...." అన్నాడు.

పని విషయంలో ఒక గుమాస్తాతో తగవుపడ్డాడు. అది దూర్వాసరావు దాకా వెళ్ళింది.

"ఏం మనిషివి? అందరితోనూ తగవు లేనా?" అంటే.

"మీ పొగడ్త నెం. 9లో నేను అజాతశత్రువునని పెలవిచ్చింది తమరే "అన్నాడు దబాయింపుగా.

"ఈ ఫైలు క్లియర్ చెయ్యడానికి ఇంత లేటా? అంతా ఆలస్యమే నువ్వు...." అంటే "కాదని మీ పొగడ్త నెం. 10 గట్టిగా చెప్తోంది...." అన్నాడు నమ్మకంగా.

పాపం! అతనితో పని చెయ్యలేక దూర్వాసరావు మరో నెలకల్లా రిక్వెస్టుమీద బదిలీ చేయించుకుని అక్కడ్నుంచి వెళ్ళిపోయేడు.... కాదు కాదు....పారిపోయేడు.